www.prajasakti.com

ప్రజాశక్తి

ఆదివారం 11 ఫిబ్రవరి 2024

రాపిడో..

నిరుద్యోగ యువతకు ఉపాధిగా...
రోజురోజుకూ పెరుగుతున్న ఆదరణ
అందుబాటులో కార్లు, ఆటోలు, బైక్‌లు

ప్రజాశక్తి-తిరుపతి సిటి: రాపిడో..మన పక్కనే ఉన్నట్లుంటారు.. క్షణాల్లో మనవద్దకు వాలిపోతారు.. ఓ 'బ్రదర్'లా వీరు అందిస్తున్న సేవలతో రోజురోజుకూ వీరిపట్ల ఆదరణ పెరుగుతోంది. నిరుద్యోగ యువత 'రాపిడో'ను ఉపాధిగా మరల్చుకుంటున్నారు. స్మార్ట్‌ఫోన్ ఉన్న ప్రతి ఒక్కరికీ వీరు సుపరిచితమే. అతి తక్కువ ధరకు, ఇంటి వద్దకే వచ్చి, గమ్యస్థానానికి తక్కువ సమయంలో క్షేమంగా చేర్చడంలో రాపిడో అద్దె వాహనాలదే హవా. ట్యాక్సీ, కారు, ఆటోల నుంచి ఇప్పుడు ద్విచక్రవాహనాల్లోకి అడుగుపెట్టింది. తాజాగా తిరుపతి కేంద్రంలో రాపిడో కెప్టెన్లను సైతం సత్కరించి, ప్రయాణికులకు మరింత అవగాహన కల్పించారు. రాపిడో యాప్ అందరికీ అందుబాటులోకి రావడంతో వ్యక్తిగత బడ్జెట్‌లో కొంత మిగులుతుందనేది అక్షర సత్యం. చదువుకుంటున్న విద్యార్థులకు, నిరుద్యోగ యువతకు 'పాకెట్ మనీ'లా రాపిడో సేవల ద్వారా అందుతుండటం వల్లనే రోజురోజుకూ ఆదరణ పెరుగుతుంది. 'రక్షణ'లో భాగంగా వీరు హెల్మెట్ ధరిస్తున్నా, తాము ఎవరో తెలియకుండా ఉండేందుకూ వీరి హెల్మెట్ ఉపయోగపడుతుండటం గమనార్హం. రాపిడో సేవలందించిన తరువాత ప్రయాణికునికి ఫోన్ చేసి 'క్షేమంగా ఇంటికి చేరారా' అని అడగటం హైలెట్.

రాపిడో స్మార్ట్‌ఫోన్ ఉన్న ప్రతి ఒక్కరికీ సుపరిచితమే. యువత వాట్సాప్‌కు ఎలా కనెక్టు అయ్యారు. రాపిడోకి అంతే కనెక్టు అయ్యారు. ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి ప్రయాణికులు కోరిన విధంగా ట్యాక్సీ, కారు, ఆటో, ద్విచక్రవాహనాలను అద్దెకు పంపడం ఆ సంస్థ విధి. మెట్రోనగరాల్లోనే ఉండే ఈ సౌలభ్యం తిరుపతి నగరానికీ వ్యాపించింది. మొదట్లో కేవలం 10 మంది కెప్టన్లతో (డ్రైవర్లతో) నడిచిన ఈ సంస్థ ఇప్పుడు తిరుపతి నగరంలోనే సుమారు 285 మంది కెప్టన్లు దీనిపై ఆధారపడి జీవిస్తున్నారు. సొంత ద్విచక్రవాహనం ఉన్న యువత ఇటీవల కాలంలో ఎక్కువగా రాపిడోలో తమ పేర్లు నమోదు చేసుకుని ఉపాధి రంగంగా మలుచుకుంటున్నారు. చదువుకునే విద్యార్థులు సైతం పార్ట్‌టైమ్‌గా ఈ ఉపాధి రంగాన్ని ఆశ్రయిస్తుండడం గమనార్హం. తక్కువ ధరకే, సుదూర ప్రాంతాలను సైతం క్షేమంగా, భద్రంగా చేర్చడం వల్ల, అందులోనూ డ్రైవరు పూర్తి వివరాలు ఆన్‌లైన్‌లో ఉండడం వల్ల అటు ప్రయాణీకులకు, ఇటు డ్రైవర్లకు ఇది చాలా భద్రత కల్పించేదిగా మారింది. దీంతో అనతికాలంలోనే రాపిడోకి ఆదరణ మరింత పెరిగింది.

తిరుపతి జీవకోన స్లమ్ ఏరియా.. చిన్న సందులో ఉండే మునెమ్మకు ఇటీవల ఆరోగ్యం బాగోలేదు. ఆటోలో రుయాకు వెళ్లేందుకు ఆటో అడగ్గా రూ.200 అడిగారు. రానుపోను 500 అవుతుంది. ఇంతలో పక్కింట్లో యువకుడు రాపిడో బుక్‌చేశాడు. నిమిషాల్లో వారి ఇంటి వద్దకే ఆటో వచ్చి ఆగింది. అది కూడా కేవలం 60 రూపాయలకే.

తిరుపతి రూరల్ మల్లగుంట పంచాయతీలోని రామానుజం చెక్‌పోస్టుకు చేరువలో ఉన్న అంబేద్కర్ కాలనీ నుంచి ఓ యువతి ఇటీవల జేఇఇ మెయిన్స్‌కు కరకంబాడి రోడ్డులోని కళాశాలకు వెళ్లాలి. పేద కుటుంబం. ఇంట్లో ద్విచక్రవాహనం లేదు. వెంటనే స్నేహితుల సాయంతో రాపిడో బుక్ చేసింది. 8 కిలోమీటర్ల దూరంలో ఉన్న కళాశాలకు కేవలం రూ.80కే, 20 నిమిషాల వ్యవధిలో చేరవేశాడు. సరైన సమయానికి ఆ యువతి పరీక్షకు భద్రంగా హాజరయ్యింది.

అలిపిరి - చెర్లోపల్లి రోడ్డులోని అరవింద ఐ ఆస్పత్రికి రెండు రోజుల క్రితం కంటి వైద్యం కోసం వచ్చిన ఓ వృద్ధ దంపతులు తిరుగు ప్రయాణం కోసం అక్కడ సిబ్బంది సూచనతో రాపిడోలో ట్యాక్సీ బుక్ చేసుకున్నారు. అరవింద ఆస్పత్రి నుంచి రేణిగుంట రోడ్డులోని కొరమేనుగుంట వరకూ. ఇంటికి కేవలం 30 నిమిషాల్లో రూ.150కే భద్రంగా చేరారు.

రాపిడో కాస్త సాయంగా ఉంటోంది : ఎస్.సురేష్, పీజీ స్టూడెంట్

నేను తిరుపతిలో పీజీ చదువుతున్నా.. హాస్టల్‌లో ఉంటూ చదువుకుంటున్నా. అమ్మానాన్నలు చదువుకు అయ్యే ఖర్చు అంతా పంపిస్తారు. ఇటీవల రాపిడోలో నా సొంత బైక్‌ను రిజిస్టర్ చేసుకున్నాను. పార్టు టైమ్‌గా ప్రయాణీకులను చేరవేస్తున్నాను. దీని వల్ల కుటుంబంపై ఆధారపడకుండా నా చదువుకు నేనే సంపాదిస్తున్నాను. ఇది నాకు చాలా సహాయకారిగా ఉంది.

కుటుంబానికి అండగా ఉంటున్నాను : జి.ఎల్లయ్య, ఆటో డ్రైవర్, చెన్నారెడ్డి కాలనీ

నేను రెండేళ్ల క్రితం ఆటోను ఈఎంఐలో కొన్నాను. ఆటోకు గిరాకీలు సరిగా రాలేదు. మరోపక్క పెట్రోల్ ధరలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. దీంతో కుటుంబ పోషణ కష్టంగా ఉండేది. ఆరు నెలల క్రితం రాపిడోలో రిజిష్టర్‌చేసుకున్నాను. రోజూ క్రమం తప్పకుండా గిరాకీలు వస్తున్నాయి. సాయంత్రానికి ఇఎంఐ పోను కుటుంబానికి ఆదాయం మిగులుతోంది.

ప్రచారానికి శ్రీకారం

- దగ్గర పడుతున్న ఎన్నికలు
- మారుతున్న సమీకరణలు



ప్రజాదృష్టి

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్

ఎన్నికలు దగ్గర పడుతున్న కొద్దీ.. అధికార, ప్రతిపక్ష పార్టీల్లో సమీకరణలు మారుతున్నాయి. ఎలాగైనా రానున్న ఎన్నికల్లో విజయం సాధించి రెండోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని అధికార వైఎస్సార్‌సీపీ ప్రయత్నాలు చేస్తుంటే... చావురేవో తెచ్చుకొనేలా అధికార పార్టీ అరాచకాన్ని ప్రజల్లోకి తీసుకుపోయి ఎన్నికల్లో విజయం సాధించేందుకు తెలుగుదేశం పార్టీ కసరత్తు చేస్తోంది. ఎన్నికలకు సిద్ధం అనే నినాదంతో అధికార పార్టీ... సంసిద్ధం అంటూ సవాలు విసురుతూ ప్రతిపక్ష తెలుగుదేశం, జనసేన ఓటర్లను వశం చేసుకొనేందుకు ప్రచారానికి శ్రీకారం చుట్టారు.

జిల్లాలో భారీ బహిరంగ సభలు, తెలుగుదేశం పార్టీ రా... కదలిరా.. పేరుతో జీడి నెల్లూరు మండలం రామనాయుడుపల్లిలో భారీ బహిరంగ సభతో తెలుగుదేశం నేతలు, కార్యకర్తలో కొత్త జోష్ నింపింది. జీడి నెల్లూరు నిర్వహించిన బహిరంగ సభకు పార్టీ అంచనాలకు మించి జనం పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఆదివారం జిల్లాలోని నగరిలో భారీ బహిరంగసభలో పాల్గొన్నారు. షర్మిల సభను విజయవంతం చేసేందుకు కాంగ్రెస్ శ్రేణులు జన సమీకరణలో నిమగ్నమయ్యారు. రాష్ట్ర విభజన తరువాత కాంగ్రెస్ పార్టీ నిర్వహిస్తున్న బహిరంగ సభ కావడంతో కాంగ్రెస్ పార్టీ పునర్జీవం పోసుకొనేలా బహిరంగ సభను విజయవంతం చేసేలా జనసమీకరణ చేస్తున్నారు. అధికర వైసిపి జిల్లాలోని కుప్పం నుండి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించనున్నట్లు సమాచారం ఈనెల 16వ తేదీ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి కుప్పం బహిరంగసభ ద్వారా జిల్లాలో ఎన్నికల ప్రచారం ఊపందుకోనుంది. ఇప్పటి వరకు జిల్లాలో జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పర్యటనలు ఖరారు కాలేదు. తెలుగుదేశంతో ఉమ్మడి బహిరంగ సభల్లో పాల్గొన్ని జనసైనికుల్లో ఉత్సాహాన్ని నింపేలా జనసేన నాయకులు వ్యూహరచన చేస్తున్నారు.

2024 ఎన్నికల్లో ఐప్యాక్ సర్వే అనుకూలంగా లేదంటూ సిట్టింగ్ ఎంఎల్‌ఏలు పూతలపట్టు ఎంఎస్ బాబు, చిత్తూరు ఎంఎల్ఏ ఆరణి శ్రీనివాసులు, సత్యవేడు ఎంఎల్ఏ ఆదిమూలంలను పక్కన పెట్టారు. జీడి నెల్లూరు ఎంఎల్ఏ డిప్యూటీ సిఎం నారాయణ స్వామిని మార్చే ప్రయత్నం చేసినా అధికార పార్టీ ఎందుకో తిరిగి జీడి నెల్లూరు నారాయణ స్వామినే దింపాలని నిర్ణయించుకుంది. దళిత సిట్టింగ్ ఎంఎల్ఏ మార్పుతో అప్పటి వరకు తమకే టిక్కెట్ దక్కుతుందని ఆశించిన ఎంఎస్ బాబు, ఆదిమూలం సొంత పార్టీపై తిరుగుబాటు జెండా ఎగురవేశారు. చిత్తూరు ఎంఎల్ఏ ఆరణి శ్రీనివాసులకు రాజ్యసభ స్థానం ఇస్తామని బుజ్జగించి చివరి నిమిషంలో మార్చడంపై చిత్తూరు బలిజ సంఘం నేతలు అధికార పార్టీపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ అధికార పార్టీలోని బలిజలు తిరుగుబాటు జెండా ఎగురవేసి తెలుగుదేశం పార్టీలో చేరిపోతామంటూ బహిరంగా ప్రకటిస్తున్నారు. మరో వైపు చిత్తూరు ఎంఎల్ఏ ఆరణి శ్రీనివాసులు జనసేన పార్టీలో చేరుతారనే ప్రచారం జోరుగా సాగుతోంది. అధికార, ప్రతిపక్ష పార్టీల్లో ఎవ్వరు ఏ పార్టీలోకి జంప్ చేస్తారు.... టికెట్లు ఎవ్వరకి దక్కుతాయనే విషయం తేలాలంటే మరి కొంత సమయం వేచి చూడాల్సిందే...!

శ్మశాన స్థలం ఆక్రమణ

- అడ్డుకున్న దళితులు
- మృతదేహంతో నిరసన

శవంతో నిరసన తెలియజేస్తున్న మహిళలు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: తరతరాలుగా ఉన్న శ్మశాన స్థలాన్ని కబ్జాచేసి శవాన్ని కూడా పూడ్చనివ్వకుండా అడ్డుకోవడంతో చిత్తూరు కార్పొరేషన్ పరిధిలోని గంగాసాగరం విజయనగరం దళితవాడ దళితులు ఆగ్రహంతో అప్పటికప్పుడే గుంత తవ్వి ఖననం చేయడంతో కబ్జాదారులకు దళితులకు మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది. బాధితులు తెలిపిన వివరాల మేరకు.. గంగాసాగరం విజయనగరానికి చెందిన దళితులు తరతరాలుగా సమీపంలోని ఖాళీ స్థలంలో శ్మశాన వాటిక ఏర్పాటు చేసుకొని అక్కడే చనిపోయిన వారిని పూడ్చేవారు. శ్మశాన వాటిక ఆనుకొని ఉన్న స్థలయజమాని సైమన్ శ్మశానవాటిక స్థలాన్ని ఆక్రమించుకొని చనిపోయినవారిని ఖననం చేయకుండా అడ్డుకుంటున్నాడు. శనివారం చిన్నయ్య అనే దళిత వద్ధుడు మతి చెందాడు దీంతో గ్రామస్తులు శవాన్ని తీసుకొని స్మశానానికి వెళ్తే ఇక్కడ పూడ్చవద్దంటూ అడ్డుకోవడంతో దళిత యువకులు మహిళలు, ఘర్షణకు దిగి తాము తరతరాలుగా ఇక్కడే ఖననం చేస్తున్నామంటూ గుంత తవ్విపూడ్చారు. రెవెన్యూ అధికారులు పోలీసులు కబ్జాకు గురైన స్థలం స్మశానవాటికే అంటూ నిర్ధారించారు.

అపోలో యూనివర్సిటీ ఫ్రెషర్స్ డే సెలబ్రేషన్

ఫ్రెషర్స్ డే విద్యార్థులను అభినందిస్తున్న వైస్ ఛాన్సలర్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: స్థానిక మురకంబట్టు అపోలో యూనివర్సిటీలో శనివారం ఫ్రెషర్స్ డే నిర్వహించారు. ఈకార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ హెచ్.వినోద్‌భట్ మాట్లాడుతూ ప్రతాప్‌రెడ్డి ఆశయాన్ని ముందుకు తీసుకోవాలన్నారు. ఇవాళ అపోలో ఆరోగ్య రంగం, విద్యారంగంలో తన వంతు సేవలను దేశానికి, ప్రపంచానికి అందిస్తుందని వివరించారు. అంతర్జాతీయ విశ్వవిద్యాలయాలు ఐఐటి, ఐసర్ వంటి సంస్థలతో ఎంఓయు కుదుర్చుకున్నామని తెలియజేశారు. ఈ సందర్భంగా నృత్య ప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలు వీక్షకులను కట్టిపడేశాయి. బిటెక్, అలైడ్ హెల్త్‌సైన్స్, హెల్త్ సైన్సెస్, మేనేజ్‌మెంట్‌తో సహా వివిధ విభాగాలకు చెందిన విద్యార్థులు ప్రదర్శించారు.

'కాంగ్రెస్ సభను విజయవంతం చేయండి'

ప్రజాశక్తి- చిత్తూరు డెస్క్: రాష్ట్ర పిసిసి అధ్యక్షులు వైయస్ షర్మిల రెడ్డి 11న ఆదివారం సాయంత్రం 4 గంటలకు నగరికి విచ్చేసి రోడ్‌షో, అనంతరం జరగనున్న బహిరంగ సభకు అత్యధిక సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలని కాంగ్రెస్ శ్రేణులకు కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్లు జంగా గౌతమ్, రాకేష్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ వైస్ ప్రెసిడెంట్ రాంభూపాల్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ బాబు, జిల్లా అధ్యక్షులు భాస్కర్, పిసిసి మెంబర్ నటరాజ్ మొదలియార్, జిల్లా వైస్‌ప్రెసిడెంట్ ఢిల్లీ, చిరంజీవి రెడ్డిలు పిలుపునిచ్చారు. అందులో భాగంగా శనివారం సభాస్థలిని పరిశీలించి ఏర్పాట్లు సిద్ధం చేశారు. వారు మాట్లాడుతూ ఈ సభకు వైఎస్ షర్మిల రెడ్డితో పాటు కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ కమిటీ సభ్యులు రఘువీరారెడ్డి, కొప్పుల రాజు, తులసి రెడ్డి, గిడుగు రుద్రరాజు, మాజీ రాజ్యసభ సభ్యులు కేవీపీపీ రామచంద్ర రావు పాల్గొంటారని తెలిపారు. నియోజకవర్గ యువత, విద్యావంతులు, ఉద్యోగులు పాల్గొని విజయవంత చేయాలని పిలుపునిచ్చారు.

16న రామకుప్పంలో సిఎం పర్యటన

సభా స్థలాల్ని పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ



ప్రజాశక్తి - రామకుప్పం: రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్‌రెడ్డి ఈనెల 16న రామకుప్పంలో పర్యటించనున్న నేపథ్యంలో ఏర్పాట్లను ఎంపి, కలెక్టర్, ఎస్పీ పరిశీలించారు. మండల పరిధిలోని అంబేద్కర్ గురుకుల పాఠశాల సమీపంలో వైయస్సార్ చేయూత ఐదో విడతను సీఎం బటన్ నొక్కి మహిళల బ్యాంకు ఖాతాలకు నగదు జమ చేయనున్నారు. అలాగే గత కుప్పం పర్యటనలో సీఎం జగన్ మోహన్‌రెడ్డి హంద్రీనీవా కాల్వ ద్వారా కష్ణా జలాలు తీసుకొస్తామని కుప్పం ప్రజలకు మాట ఇచ్చారు. పుంగనూరు, బైరెడ్లపల్లి, వికోట మండలాల మీదుగా రామకుప్పంకు నీరు చేరుకుంది. శనివారం కలెక్టర్ సగిలి షన్మోహన్, ఎస్పి జాషువా, ఎంపీ రెడ్డెప్ప, ఎమ్మెల్సీ భరత్, రెస్కో చైర్మన్ సెంథిల్, జిల్లా అధికార యంత్రాంగం వర్దికుప్పం వద్ద హంద్రీనీవా కాలువ జలాలను పరిశీలించారు. అనంతరం సభ ప్రాంగణాన్ని, వాహనాల పార్కింగ్, హెలికాప్టర్ ల్యాండింగ్ స్థలాలను పరిశీలించారు. ఎంపీపీ సుబ్రహ్మణ్యం, జెడ్పిటిసి నితిన్ రెడ్డి, తహసిల్దార్ శ్రీధర్, ఎంపీడీవో రాధాకష్ణ, వైసిపి మండల కన్వీనర్ బాబు రెడ్డి, కోకన్వీనర్ చంద్రారెడ్డి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

డంపింగ్ యార్డును తనిఖీ చేసిన కమిషనర్

డంపింగ్ యార్డును తనిఖీ చేస్తున్న నగర కమిషనర్ అరుణ

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: నగరపాలక సంస్థ డంపింగ్ యార్డును కమిషనర్ డాక్టర్ జె.అరుణ శనివారం ఉదయం తనిఖీ చేశారు. డంపింగ్ యార్డ్‌లో వ్యర్థాల నిర్వహణను పరిశీలించారు. డంపింగ్ యార్డులో ముందుకొచ్చిన వ్యర్థాలను సత్వరం వెనక్కి తరలించాలన్నారు. వ్యర్థాలన్నీ ఎందుకిలా ముందుకు వచ్చాయని సంబంధిత అధికారులను ప్రశ్నించారు. వ్యర్థాలను క్రమపద్ధతిలో నిర్వహించాలని ఆదేశించారు. డంపింగ్ యార్డులో వ్యర్థాల ప్రాసెసింగ్ పకడ్బందీగా చేపట్టాలన్నారు. విండ్రో కంపోస్ట్, వర్మీ కంపోస్ట్ యూనిట్లను పూర్తి స్థాయిలో నిర్వహించాలన్నారు. ప్లాస్టిక్ వ్యర్థాలను చిన్న ముక్కలుగా కొత్తరించే పల్వరైజేషన్ యంత్రం, ఇతర యంత్రాలను పూర్తి స్థాయిలో వినియోగంలోకి తేవాలని ఆదేశించారు. డంపింగ్ యార్డ్ ఖాళీ స్థలంలో సేంద్రియ వ్యవసాయం జరుగుతున్న తీరును పరిశీలించి, కూరగాయల సాగును విస్తరించాలన్నారు. వ్యర్థాల నిర్వహణలో నిర్లక్ష్యం వద్దన్నారు. కార్యక్రమంలో ఎంహెచ్వో డాక్టర్ లోకేష్, శానిటరీ ఇన్స్పెక్టర్ చిన్నయ్య పాల్గొన్నారు.

పంట కాల్వ పూడ్చి..
హైవే నిర్మాణం...రైతన్నకు శాపం

ఎండుతున్న 220 ఎకరాలు / చేతులెత్తేసిన ఇరిగేషన్ అధికారులు

ప్రజాశక్తి- పెళ్లకూరు

అన్నదాత పొట్టకొట్టి హైవే నిర్మాణం చేపట్టడమే పాలకుల దృష్టిలో అభివృద్ధిలా ఉంది.. నేషనల్ హైవే వారు బ్రిడ్జి నిర్మాణంలో భాగంగా పంట కాల్వను పూడ్చేశారు. దీంతో పదుల సంఖ్యలో గ్రామాల్లోని 220 ఎకరాల పంటలు ఎండిపోతున్నాయి. ఇరిగేషన్ అధికారులతో రైతులు మొరపెట్టుకోగా తామేమీ చేయలేమని చేతులెత్తేయడం గమనార్హం. కళ్లెదుటే ఎండుతున్న పంటలను చూసి దిక్కుతోచని రైతులు లబోదిబోమంటున్నారు.

పెళ్లకూరు మండలంలోని పెన్నేపల్లి గ్రామం వద్ద స్వర్ణముఖి నది నుంచి జువ్వలపాలెం, బిరదవాడ, ఉచ్చువారిపాలెం చెరువులకు వెళ్లే నీటి కాల్వను నేషనల్ హైవేవారు బ్రిడ్జి నిర్మాణంలో భాగంగా పూడ్చేశారు. దీంతో మూడు నెలలుగా జువ్వలపాలెం, బిరదవాడ, ఉచ్చువారిపాలెం, కానూరు, పెన్నేపల్లి, తాళ్లాయిపాడు రైతులకు చెందిన దాదాపు 220 ఎకరాలు ఎండిపోతున్నాయి. కాల్వ పూడిక తీయాలని రోడ్డు నిర్మాణ ఉద్యోగుల చుట్టూ రైతులు ప్రదక్షిణ చేస్తున్నా బాధ్యతారాహిత్యంగా వీరి తీరు ఉందన్న విమర్శలున్నాయి. రమేష్, హరీష్, రామయ్య, మరికొంతమంది ఒకరిమీద ఎవరు సంబంధం లేదని చెప్పుకుంటూ రైతులను అష్టకష్టాలు పెడుతున్నారు. వర్షాధార పంలు పండించే తాము చెరువుల్లోకి నీరు పారకుండా పంట కాల్వ పూడ్చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ రోడ్డెక్కడానికి సిద్ధం అవుతున్నారు. ప్రభుత్వ భూముల్లో, చెరువుల్లో,కొండలు, గుట్టలు అక్రమంగా తవ్వడానికి అక్కడున్న మట్టి గ్రావెల్ తరలించడానికి ఉన్న ఉత్సాహం, రైతులు నష్టపోతుంటే కనీసం కనికరం చూపడం లేదన్నది అన్నదాతల ఆవేదన.

పంటలు ఎండిపోతున్నది వాస్తవమే : ఇరిగేషన్ ఎఇ

రైతుల కష్టాలు వాస్తవమే. పంటలు కళ్లెదుటే ఎండిపోతున్నాయి. అన్నదాతల తరపున అనేకమార్లు హైవే నిర్మాణం వారికి అనేకమార్లు తెలియజేశాం. పట్టించుకోలేదు

పొలం పూర్తిగా ఎండిపోయింది : వెంకటాచలపతి, రైతు

నా పేరు వెంకటాచలపతి. స్వర్ణముఖి నది నుంచి జువ్వలపాలెం చెరువుకు నీరు వెళ్లే కాల్వ పక్కన మా పొలాలు ఉన్నాయి. రోడ్డు పనులు చేసే సమయంలో తోలిన మట్టితో కాల్వ పూడిపోయింది. బ్రిడ్జి నిర్మాణం పూర్తయినా కాల్వ పూడిక తీయలేదు. హైవే వారిని మా రైతులు అనేకమార్లు కలిసాం. పట్టించుకోకపోవడం వల్ల చెరువులో నీరు లేక పంటలు ఎండిపోయే దశకు చేరుకున్నాయి.

ఈ కాలవే మా పంటలకు ఆధారం : బాలాజీ, పెన్నేపల్లి



పెన్నేపల్లి గ్రామం దగ్గర స్వర్ణముఖి నది పరిసర ప్రాంతాల నుంచి నేషనల్ హైవే దాటుకుని చెరువులకు వచ్చే నీరు జువ్వలపాలెం కాల్వ ద్వారా ఆరు గ్రామాలకు వస్తుంది. బ్రిడ్జి నిర్మిస్తున్నపుడు ఆ కాల్వ పూడిపోయింది. హైవే వారిని అడిగితే తమకు సంబంధం లేదంటున్నారు. ప్రాధేయపడ్డా ఫలితం లేకపోయింది. చెరువుల్లో నీరు లేక 250 ఎకరాల పైరు ఎండిపోతోంది.

వేగంగా గృహాల రిజిస్ట్రేషన్ ప్రక్రియ

రిజిస్ట్రేషన్ల ప్రక్రియను పరిశీలిస్తున్న నగర కమిషనర్ అరుణ

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: నగరపాలక పరిధిలో ఇంటి స్థలాలు, గృహాల రిజిస్ట్రేషన్ ప్రక్రియ వేగంగా పూర్తిచేయాలని నగర కమిషనర్ డాక్టర్ జె.అరుణ అధికారులు, వార్డు కార్యదర్శులను ఆదేశించారు. నగరపాలక పరిధిలో వార్డు సచివాలయాల్లో జరుగుతున్న పేదలందరికీ ఇల్లు.. గహాల రిజిస్ట్రేషన్ ప్రక్రియను కమిషనర్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. సాంబయ్య కండిగ వార్డు సచివాలయంలో రిజిస్ట్రేషన్ ప్రక్రియ జరుగుతున్న తీరును తనిఖీ చేశారు. వార్డు కార్యదర్శులకు మార్గనిర్దేశం చేశారు. లబ్ధిదారులతో మాట్లాడారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియలో ఎక్కడా పొరపాట్లకు ఆస్కారం లేకుండా జాగ్రత్తగా చేయాలన్నారు. లేఅవుట్లు, లబ్ధిదారుల వివరాలను సరిచూసుకొని రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. ఇంటిస్థలాలు, గహాల రిజిస్ట్రేషన్లకు సంబంధించి మరో మూడు రోజులే సమయం ఉన్నందున వేగంగా పూర్తిచేయాలని ఆదేశించారు. వార్డు సచివాలయాల్లో జరుగుతున్న రిజిస్ట్రేషన్ ప్రక్రియలను సంబంధిత సూపర్వైజర్ అధికారులు, హౌసింగ్ అధికారులు క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని ఆదేశించారు. లబ్ధిదారులను సమన్వయం చేసుకొని రిజిస్ట్రేషన్ ప్రక్రియ వేగంగా పూర్తి చేసేలా చూడాలన్నారు. కమిషనర్ వెంట ఆర్వో గోపాలకష్ణ వర్మ, హౌసింగ్ ఏఈ శ్రీధర్, శానిటరీ ఇన్స్పెక్టర్ లోకనాథం ఉన్నారు.

రాత్రికి రాత్రే మార్పులు

తిరుమలలో నిబంధనలు ఉల్లంఘన
విశాఖ శారదా పీఠం మఠం నిర్వాకం

ప్రజాశక్తి -తిరుమల

తిరుమలలోని విశాఖ శారదా పీఠం మఠాన్ని ఏపీ హైకోర్టు అడ్వకేట్ కమిషన్ శనివారం పరిశీలించింది. కొండపైన భవన నిర్మాణ నిబంధనలకు విరుద్ధంగా శారదాపీఠం వారు మఠం నిర్మించారని తిరుక్షేత్రాల పరిరక్షణ సమితి నేత తిరుపతికి చెందిన తుమ్మా ఓంకార్ హైకోర్టులో ప్రజాప్రయోజనాల వ్యాజ్యం దాఖలు చేసారు. శారదపీఠం భూఆక్రమణ చేసిందంటూ దాఖలైన పిటిషన్‌ను స్వీకరించిన హైకోర్టు, వాస్తవాలను క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు అడ్వకేట్ కమిషన్ ను నియమించింది. ఈ మేరకు హైకోర్డు న్యాయవాది వివేకానంద విరుపాక్ష, పిటిషినర్ తరపు న్యాయవాది జితేంద్ర, టీటీడీ న్యాయాధికారి, రెవెన్యూ అధికారులు మఠాన్ని పరిశీలించారు. భవనం యొక్క చుట్టు కొలతలు, ఎత్తుతో పాటు నిభందనలను ఎక్కడైనా అతిక్రమించారా అనే కోణంలో క్షేత్రస్థాయిలో అడ్వకేట్ కమిషనర్ పరిశీలించారు. కాగా పిటిషన్ వేసిన నాటికి... నేటికి భవనం యొక్క పరిస్థితి వేరేలా ఉందని, హైకోర్టు ఆర్డరు బేఖాతరు చేస్తూ మఠం నిర్వహకులు భవన నిర్మాణం చేపడుతున్నారని, కమిషన్ తనిఖీకి వస్తుందని తెలిపి రాత్రికిరాత్రి సెల్లార్ లోని గదులను, మండపం యొక్క గోడలను తొలగించి కార్ పార్కింగ్ స్థలంగా మార్చారని, ఏ మాత్రం భద్రతా ప్రమాణాలు లేకుండా కనీసం సెట్ బ్యాక్స్ కూడా లేకుండా ఇష్టప్రకారం భవనాన్ని నిర్భించారని పిటిషనర్ అన్నారు. అతిక్రమణలను తొలగించమని కోర్టు తీర్పు ఇస్తుందని ఆశిస్తున్నట్లు ఆశాభావం వ్యక్తం చేసారు.

బలిజలను అణగదొక్కితే.. మూల్యం తప్పదు..

చిత్తూరు బలిజ సంఘం నాయకుల హెచ్చరిక

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బలిజ సంఘం నేతలు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: రాయలసీమ, నెల్లూరు, ప్రకాశం జిల్లాలో ఒక్క బలిజకు కూడా ఎమ్మెల్యే సీట్ ఇవ్వకుండా వైసిపి మోసం చేసిందని చిత్తూరు బలిజ సంఘం నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. శనివారం చిత్తూరు ప్రెస్‌క్లబ్‌లో బలిజ సంఘం జిల్లా అధ్యక్షులు రామదాసు, బలిజ సంఘం నేతలు తులసీరామ్, చందు కుమార్, బాలాజీ, రామ్మూర్తి, రవి, రెడ్డప్ప, కిషోర్, పెద్ద సంఖ్యలో బలిజ సంఘం నేతలు పాల్గొన్నారు. చిత్తూరు, దర్శి నియోజకవర్గాల్లో బలిజ ఎమ్మెల్యేలను మార్చి రెడ్డిలకు సీట్లు కట్టబెట్టారని విమర్శించారు. రాయలసీమలో 50లక్షల మంది బలిజలు ఒకటిగా నిలిచి ఈసారి వైసీపీకి తగిన గుణపాఠం చెబుతారని స్పష్టం చేశారు. పది జిల్లాల్లో ఒకరికి కూడా ప్రాతినిధ్యం ఇవ్వకపోవడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. బలిజలకు రిజర్వేషన్ ఇవ్వకపోయినా మౌనంగా భరించామని, కానీ బలిజలను అవమానించే విధంగా వైసీపీ వ్యవహరించడం సమంజసం కాదు అని విమర్శించారు. చిత్తూరు ఎమ్మెల్యేకి రాజ్యసభ సీట్ ఇస్తామని చెప్పి నమ్మించి మోసం చేశారని పేర్కొన్నారు. ఈవిధంగా బలిజలను అవమానించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. చిత్తూరు ఎమ్మెల్యే కూడా రెడ్డిలకు అనుకూలంగానే పనిచేశారని అన్నారు. చిత్తూరులో కాపు భవన్‌ను కూడా కాపాడుకోలేని దుస్థితి బలిజలదని ఆవేదన వ్యక్తం చేశారు. బలిజలందరూ సంఘీభావంగా ఉండి తమ ప్రాబల్యాన్ని చూపిస్తామని స్పష్టం చేశారు.

ముగిసిన ఉచిత కంటి వైద్యశిబిరం

ప్రజాశక్తి- కుప్పం: కుప్పం పట్టణ పరిధిలోని పిఈఎస్ అర్బన్ హెల్త్‌సెంటర్‌లో కుప్పం లయన్స్‌క్లబ్ ఆఫ్ వారియర్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్యశిబిరం విజయవంతంగా ముగిసినట్టు జోనల్ అధ్యక్షులు డాక్టర్ ఎ.మహేష్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ క్లబ్ ఆధ్వర్యంలో ప్రతినెలా రెండవ శనివారం ఉచిత కంటి వైద్యశిబిరాన్ని నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందన్నారు. ఇందులో భాగంగా నిర్వహించిన కంటి వైద్యశిబిరానికి స్థానిక ప్రజల నుండి విశేష స్పందన లభిస్తోందని తెలిపారు. శనివారం నాడు నిర్వహించిన కంటి వైద్యశిబిరంలో పాల్గొన్న కంటి సమస్యలతో బాధపడుతున్న వారిని పరీక్షించిన వైద్యులు అందులో 30మందిని శస్త్రచికిత్సకు ఎంపిక చేసినట్టు తెలిపారు. వీరందరికీ స్థానిక పిఈఎస్ ఆసుపత్రిలో ఉచితంగా చికిత్స అందించనున్నట్టు తెలిపారు. లయన్స్ క్లబ్ సభ్యులు, కుప్పం ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్, పిఈఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఇంటి వద్దకే సంక్షేమ ఫలాలు

నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి సునీల్ కుమార్

ప్రజాశక్తి- బంగారుపాళ్యం: లబ్ధిదారులకు ఇంటి వద్దకే సంక్షేమ పథకాల అందించిన ఘనత జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వానికే దక్కిందని పూతలపట్టు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి సునీల్ కుమార్ అన్నారు. శనివారం మండలంలోని తిమ్మాజిపల్లి పంచాయతీ ఎన్నికల ప్రచార కార్యక్రమం సర్పంచ్ రేఖ ఆధ్వర్యంలో జరిగింది. ఆయన మాట్లాడుతూ దేశంలోనే ఏ ముఖ్యమంత్రి చేయని సంక్షేమ పథకాలు జగన్మోహన్‌రెడ్డి ఆంధ్రప్రదేశ్లో ప్రవేశపెట్టారని, రానున్న ఎన్నికల్లో జగన్మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిగా గెలిపించాలని కోరారు. ఎంపీపీ అమరావతి, సర్పంచులు శ్రీనివాసులు, లక్ష్మీప్రసాద్, మాజీ సర్పంచ్ ప్రకాష్ రెడ్డి, ఉపసర్పంచ్ భరత్, కిషోర్ కుమార్‌రెడ్డి, విజయ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రాజకీయ 'చదరంగం'

ఉప ఎన్నిక దొంగోట్లపై 'పోస్టుమార్టం'
చంద్రమౌళీశ్వర్‌రెడ్డి ఛాంబర్‌లో విచారణ
మరింత కూపీ లాగుతున్న ఎన్నికల సంఘం



ప్రజాశక్తి - తిరుపతి టౌన్

తిరుపతి పార్లమెంట్ ఉప ఎన్నికల్లో 35వేల దొంగ ఓట్లను నమోదు చేశారన్న ఆరోపణతో తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్ గా పని చేసి ఇటీవల విజయవాడ మెప్మా అసిస్టెంట్ డైరెక్టర్గా బదిలీ అయిన చంద్రమౌళీశ్వర్ రెడ్డిని సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే. ఎన్నికల లాగిన్ లో దొంగ ఓట్లు ఎలా నమోదు చేశారన్న విషయమై తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్ ఛాంబర్‌లో గత నాలుగు రోజులుగా రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రతినిధులు, పోలీసులు పోస్టుమార్టం నిర్వహిస్తున్నారు. ఈ విషయం రహస్యంగా సాగుతుంది. చంద్రమౌళీశ్వర్ రెడ్డి ఈఆర్ఓ కాకపోయినప్పటికీ ఆయన ఈఆర్ఓగా ఎలా పని చేశారు. ఏ విధంగా ఓటర్లను చేర్చారు, తిరుపతిలో నివాసం లేకపోయినా ఓటరుగా ఉన్నట్టుగా ఎలా సృష్టించారు. ఆ ఓటర్ ఉప ఎన్నికల్లో ఓటు వేశారా, లేదా, చనిపోయిన ఓటర్లు బతికి ఉన్నట్లు ఆ ఓట్లు వేశారా. లేదా అనేది డిప్యూటీ కమిషనర్ గా పనిచేసిన చంద్రమౌళీశ్వర్ రెడ్డి సంబంధించిన కంప్యూటర్లు ,ల్యాప్టాప్‌లు క్షుణ్ణంగా సోదాలు నిర్వహించారు. చంద్రమౌళీశ్వర్ రెడ్డికి దొంగ ఓట్లు నమోదు చేసే సమయంలో సిబ్బంది ఏవిధంగా సహకరించారనేది ఆరా తీస్తున్నారు. ఈ విచారణకు ఎన్నికల సంఘం పోలీస్ ప్రత్యేక బందాన్ని ఏర్పాటు చేసింది. గత కొన్ని రోజులుగా పోలీసులు ఒక్కొక్కరిని పిలిపించి విచారిస్తున్నారు. సమాచారాన్ని వీడియోల్లో నమోదు చేస్తున్నారు. తిరుపతి కార్పొరేషన్ కార్యాలయంలోనే చేశారా? లేక వేరే ప్రాంతాల్లో ఈ ప్రక్రియ సాగిందా అనేది విచారణ జరుగుతోంది. చంద్రమౌళీశ్వర్‌రెడ్డితో పాటు ఇతర ఉన్నతాధికారులు, కింది స్థాయి సిబ్బంది పాత్ర ఎంతుందో ఈ విచారణలో తేల్చనున్నారు. రాజకీయ నేతల పాత్రపైనా ఆరా తీస్తున్నట్లు తెలుస్తోంది. తిరుపతి డిప్యూటీ కమిషనర్‌గా పనిచేసిన చంద్రమౌళీశ్వర్ రెడ్డి ఎన్నికల సంఘాన్ని మోసం చేయడమే కాకుండా కుట్ర పన్నారు అనేది ఆయనపై కేంద్ర ఎన్నికల సంఘం ముద్ర వేసింది.

కనబడని దస్త్రాలు

తిరుపతి ఉప ఎన్నికల సందర్భంగా ఎన్నికల అధికారులు పంపిన పలు జీవో కాపీలు , ఇతర దస్త్రాలు కనబడడం లేదని తిరుపతి నగర పాలక సంస్థలు గుసగుసలాడుతున్నాయి. కేంద్ర ఎన్నికల సంఘంతో పాటు రాష్ట్ర ఎన్నికల సంఘం పంపిన కొన్ని జీవో కాపీలో పలువురికి ఉద్యోగులకు బాధ్యతలు అప్పజెప్పడం జరిగింది. ఆ బాధ్యతలు ఎవరెవరు నిర్వహించారు సంబంధించిన ఫైలు పోలీసు ప్రత్యేక బందం నాలుగు రోజుల నుంచి వెతుకులాట చేసిన కనబడడం లేదని సమాచారం. తిరుపతి డిప్యూటీ కమిషనర్ ఛాంబర్ లో ఉదయం నుంచి రాత్రి వరకు అన్ని విభాగాలు సంబంధించిన సిబ్బందిని పిలిపించి ఎన్నికల దస్త్రాలు గురించి ఆరా తీయడం జరిగింది. ఈ దస్త్రాలు ఉన్నాయా లేదా, లేదంటే దాచి పెట్టారా అనేది తెలియాల్సి ఉంది. చంద్రమౌళీశ్వర్ రెడ్డి ఈఆర్ఓ కాకపోయినప్పటికీ ఐడి లాగిన్ పాస్వర్డ్ ఇతర సంబంధించిన అధికారాలు ఎలా తీసుకున్నారని చర్చ నడుస్తోంది.

క్రిమినల్ కేసు నమోదు చేసే అవకాశం

ఎన్నికల సంఘాన్ని మోసం చేసిన తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ కమిషన్ చంద్రమౌళీశ్వర్ రెడ్డిపై క్రిమినల్ కేసు నమోదు చేసే అవకాశం ఉందని తెలుస్తుంది. దేశంలో ఎక్కడా జరగని విధంగా తిరుపతి పార్లమెంటు ఉప ఎన్నికల్లో దొంగ ఓట్లను నమోదు చేయడమే కాకుండా ఎన్నికల విధులు నిర్వహించి ఎన్నికల సంఘానికి తెలియకుండా ఈఆర్వోగా వ్యవహరించడం కేంద్ర ఎన్నికల సంఘం ఈ విషయంపై చాలా సీరియస్ గా ఉన్నట్టు తెలుస్తోంది. అయితే చంద్రమౌళీశ్వర్ రెడ్డికి రాజకీయ నేతలు అండగా ఉంటారా? లేక బలిచేస్తారా? అన్నది వేచి చూడాల్సిందే. ఏదిఏమైనా ఎన్నికల విధుల్లో ఉండే ఉన్నతాధికారులకు ఇది ఒక గుణపాఠం.

రిజిస్ట్రేషన్ ప్రక్రియ వేగవంతం చేయండి: తహశీల్దార్

రిజిస్ట్రేషన్ ప్రక్రియను పరిశీలిస్తున్న తహశీల్దార్

ప్రజాశక్తి- సోమల: మండలంలోని జగనన్న లేఅవుటల్లో లబ్ధిదారులకు కేటాయించిన ఇంటిపట్టాల రిజిస్ట్రేషన్ ప్రక్రియను అన్ని సచివాలయాలలో త్వరితగతిన పూర్తిచేయాలని తహశీల్దార్ శ్యాం ప్రసాద్‌రెడ్డి కోరారు. శనివారం మేజర్ పంచాయతీ కేంద్రమైన కందూరు గ్రామంలోని సచివాలయంలో రిజిస్ట్రేషన్ ప్రక్రియ విధివిధానాలను పరిశీలించారు. పేదలందరికీ ఇండ్లు అన్న సదుద్దేశంతో ప్రభుత్వం ఏర్పాటు చేసిన పథకం ద్వారా అర్హులైన ప్రతిఒక్కరికి ఇంటి పట్టాలను అందజేయడం జరిగిందని వారందరికీ కూడా రిజిస్ట్రేషన్ ప్రక్రియను వేగవంతంగా చేసి త్వరలోనే అందజేయనున్నట్లు తెలిపారు. సచివాలయ పరిధిలో వచ్చే అన్ని అర్జీలను ముఖ్యంగా కులధ్రువీకరణ పత్రాలను వేగవంతంగా పూర్తిచేసి లబ్ధిదారులకు దురుపత్రాలను అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జయశంకర్, వీఆర్వో, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

లోకేష్ శంఖారావంతో రాష్ట్ర ప్రజలకు భరోసా

మాజీమంత్రి అమర్నాథ్ రెడ్డి

ప్రజాశక్తి- వికోట: రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, వైసీపీ నాయకుల అరాచకాలకు వ్యతిరేకంగా టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ శంఖారావం పూరించారని మాజీ మంత్రి అమర్నాథరెడ్డి పేర్కొన్నారు. పలమనేరు నియోజకవర్గం వీ.కోట మండలంలో శనివారం వారు ఇంటింటికి తెలుగుదేశం, బాబు ష్యూరిటీ.. భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో వీ.కోట పంచాయతీలోని ముదిమడుగు, పత్రపల్లి, వినాయకనగర్, నారాయణ నగర్, భారత్‌నగర్, సాయి గార్డెన్లలో ఆయన పర్యటన సాగించారు. ఆయన మాట్లాడుతూ యువగలం పాదయాత్రలో నారా లోకేష్ పర్యటించని నియోజకవర్గాల్లో శంఖారావం కార్యక్రమంతో పర్యటించి జగన్ ప్రభుత్వ దౌర్జన్యాలపై ప్రజలకు కార్యకర్తలకు తెలియజేయనున్నారని అన్నారు. రాష్ట్ర ప్రజలకు భరోసా కల్పించేందుకు టిడిపి ప్రతిష్టాత్మకంగా శంఖారావం కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా లోకేష్‌బాబు శంఖారావం చేపట్టనున్నారని ఇందులో భాగంగా రానున్న 40- 50 రోజులలో 120 అసెంబ్లీ నియోజకవర్గాలలో ఈ పర్యటన జరగనుందన్నారు. ఈ కార్యక్రమంతో తెలుగుదేశం పార్టీ చేపట్టబోయే సూపర్ సిక్స్ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వారికి చేరువ చేయడం జరుగుతుందని అన్నారు. ఈకార్యక్రమం దిగ్విజయం కావడానికి అన్నివర్గాల వారు మద్దతు తెలియజేయాలని కోరారు. నాయకులు రామచంద్ర నాయుడు, రంగనాథ్, రాంబాబు, ఈశ్వర్ గౌడ్, నారాయణస్వామి, పీఎం వెంకట రామప్ప, సోమశేఖర్, రాము, కోదండ, అమర్నాథ్, సతీష్, బాబు, ధీరజ్, హరి, విశ్వనాథ్, తదితరులు పాల్గొన్నారు.

లోకేష్ ప్రారంభించనున్న శంఖారావం

కుప్పం: టీడీపీ జాతీయ ప్రధానకార్యదర్శి నారాలోకేష్ త్వరలో శంఖారావం కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్టు తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ తెలిపారు. శనివారం కుప్పంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్సీ మాట్లాడుతూ కుప్పంలో ప్రారంభమైన యువగళం పాదయాత్రకు వైసీపీ ఎన్ని అడ్డంకులు సష్టించిన విశేష ప్రజాదరణ పొంది విజవంతంగా ముగిసిందని తెలిపారు. యువగళం పాదయాత్ర సమయంలో కొన్ని అనివార్య కారణాలవల్ల పర్యటించలేకపోయిన నియోజకవర్గాలలో శంఖారావం కార్యక్రమం ద్వారా పర్యటించనున్నట్టు తెలిపారు. నియోజకవర్గ సమన్వయ కమిటీ కన్వీనియర్ చంద్రశేఖర్, కుప్పం పురపాలక సంఘం అధ్యక్షులు రాజ్‌కుమార్, వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ మాజీ అధ్యక్షులు సత్యేంద్ర శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

క్రైం న్యూస్

పింఛన్ ఇప్పిస్తానంటూ.. మోసం

మహేష్ అరెస్టును చూపుతున్న వన్‌టౌన్ సిఐ విశ్వనాథరెడ్డి

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: వృద్ధ మహిళలే టార్గెట్‌గా తిరుపతికి చెందిన మహేష్ అనే వ్యక్తి చిత్తూరు పాత బస్‌స్టాండ్ పరిసర ప్రాంతాల్లో తిరుగుతూ వయసు మళ్ళిన ఒంటరి మహిళలను ఆప్యాయంగా పలకరిస్తూ వారి నుంచి బంగారు నగలు మాయం చేస్తున్న సంఘటన వెలుగు చూసింది. సిఐ విశ్వనాధరెడ్డి తెలిపిన వివరాల మేరకు ఒంటిరిగా ఉన్న వృద్ధ మహిళల వద్దకు వెళ్లి నీకు పింఛన్ అందుతోందా.. లేదా అంటూ పలకరిస్తూ.. లేకుంటే నేను ఫోటో తీస్తాను నీకు పింఛన్ వచ్చేలా చేస్తానంటూ సమీపంలోని ఫోటో స్టూడియోలోకి తీసుకెళ్లి ఫోటోలు తీయాలి చెవిలో కమ్మలు, ఇతర బంగారు ఆభరణాలు తీసేయాలి.. లేకుంటే ఫోటోరాదు..వంటి మాయమాటు చెప్పి నగరంలోకి కొందరు వృద్ధుల వద్ద బంగారాన్ని కాజేశాడు. బాధితుల ఫిర్యాదు మేరకు వన్‌టౌన్ పోలీసులు నిఘా ఉంచి శనివారం పాత బస్‌స్టాండ్ వద్ద సంచరిస్తున్న మహేష్‌ను అదుపులోకి తీసుకున్నారు. ఇతడి వద్ద నుండి 25 గ్రాముల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకొని రిమాండ్‌కు తరలించారు.

కారు బోల్తా - యువ డాక్టర్ మృతి

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్

కారు బోల్తాపడి వ్యక్తి మృతి చెందిన సంఘటన శనివారం కాణిపాకం తవణంపల్లి సమీపంలోని సత్తారు బావివద్ద చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. మురకంబట్టు అపోలో మెడికల్ కళాశాల్లో ఎంబిబిఎస్ చదువుతున్న హౌస్‌సర్జన్ లిఖిత్ స్నేహితుల బర్త్‌డే పార్టీకి వెళ్లి తిరుగు ప్రయాణంలో కాణిపాకం తవణంపల్లి సత్తారు బావి వద్దకు రాగానే కారు అదుపుతప్పి కల్వర్టును ఢీకొని బోల్తా పడింది. ఈ సంఘటనలో కారులో ప్రయాణిస్తున్న కడప జిల్లా ఒంటిమిట్టకు చెందిన హౌస్‌సర్జన్ లిఖిత్ (22) అక్కడిక్కడే మృతి చెందారు. అతడితో పాటు ప్రయాణిస్తున్న స్నేహితులు శశి, భరత్, వెంకటేష్, త్రిలోక్‌లు గాయపడ్డారు. పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

సంక్షిప్త వార్తలు

అభివృద్ధి పనుల పరిశీలన

ప్రజాశక్తి- కుప్పం: కుప్పం పట్టణం 16వ వార్డు పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులు స్థానిక కౌన్సిలర్, పురపాలక సంఘం అధ్యక్షులు డాక్టర్ సుధీర్ శనివారం పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ పట్టణ అభివృద్ధిలో భాగంగా 16వ వార్డు పరిధిలో సిసి రోడ్ల నిర్మాణం, డ్రైనేజ్, వాటి పైకప్పు వంటి పనులు జరుగుతున్నాయని తెలిపారు. పనులలోని నాణ్యతను పరిశీలించడంతోపాటు పనులు త్వరితగతిన పూర్తిచేయాలని సూచించారు. వైసిపి నాయకులు రాజ్ కపూర్, కుమరేషన్, ఆరుల్, రాజా, మంజు, ఇందుశేఖర్ పాల్గొన్నారు.

అన్నదానం

ప్రజాశక్తి - కార్వేటినగరం: కార్వేటినగరం ప్రసిద్ధి రుక్మిణీ, సత్యభామ సమేత శ్రీవేణుగోపాలస్వామి ఆలయంలో టీటీడీ ఆలయ అధికారి సురేష్ కుమార్ ఆధ్వర్యంలో శ్రీరంగరాజపురం మండలం, ఏఎంపురం గ్రామానికి చెందిన లోకనాధరాజు కుటుంబ సభ్యులు అన్నదానం చేపట్టారు. ఈ సందర్భంగా ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు.

కోదండ రామాలయ నిర్మాణం

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: ప్రముఖ పారిశ్రామికవేత్త అమర రాజ సంస్థల వ్యవస్థాపకులు గల్లా రామచంద్ర నాయుడు తన స్వగ్రామం పేటమిట్టలో గ్రామస్తులందరూ స్నేహపూరిత వాతావరణంలో ఉండే విధంగా ఆలయ సముదాయం ఉండాలని సంకల్పించారు. పదేళ్ల క్రితం మొదలుపెట్టిన ప్రయత్నాలలో భాగంగా గ్రామస్తులు అందరితో చర్చించి గ్రామదేవత విరూపాక్షమ్మ గుడికి చేరువగా ఉన్న గ్రామనత్తం స్థలంతోపాటు 97 సెంట్ల అదనపు స్థలాన్ని కొనుగోలు చేసి ఆలయ సముదాయ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. పలువురు గ్రామస్తులు భక్తితో సమర్పించిన విరాళాలతో కోదండరామస్వామి దేవాలయాన్ని నిర్మించారు.



గర్భిణులకు పౌష్టికాహారం పంపిణీ

ప్రజాశక్తి- బైరెడ్డిపల్లి: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పరిధిలో ఉన్న గర్భిణులకు ప్రధానమంత్రి సురక్షిత మాత అభియాన్ కార్యక్రమంలో భాగంగా గర్భిణీలకు డాక్టర్ శాలిని పర్యవేక్షణలో వివిధ చికిత్సలు నిర్వహించారు. అనంతరం మహతి ఫౌండేషన్ ఛైర్మన్ నాగరాజు, ఫౌండేషన్ సహాయక మేనేజర్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో 82మంది గర్భిణీలకు వారితో పాటు వచ్చినవారికి, ఆరోగ్య సిబ్బందికి ఉచిత పౌష్టికాహారాన్ని అందించారు. మారుతి ఫౌండేషన్ సహాయక మేనేజర్ శ్రీనివాసులు, ఆశ వర్కర్లు, ఏఎన్ఎంలు, పిహెచ్‌సి సిబ్బంది పాల్గొన్నారు.

కాంగ్రెస్ టికెట్ కేటాయించాలని వినతి

ప్రజాశక్తి- పుంగనూరు: పుంగనూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా జిల్లా ప్రియాంక సేవాదళ్ అధ్యక్షులు సజ్జద్ బాషాకు కేటాయించాలంటూ ఢిల్లీ ఏఐసీసీ జనరల్ సెక్రెటరీ ప్రియాంక గాంధీని కోరారు. ఢిల్లీలోని ఏఐసీసీ కార్యాలయంలో ప్రియాంక గాంధీ పిఏ కిషన్ చాంద్‌ను శనివారం కలసివినతి పత్రాన్ని అందజేశారు. ఆయనతో మాట్లాడుతూ చాలా సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలోనే ఉంటూ పార్టీ అభివద్ధి కషి చేస్తున్నట్టు చెప్పారు. జిల్లా ప్రియాంక గాంధీ సేవాదళ్ అధ్యక్షుడిగా అనేక సేవ కార్యక్రమాలను చేసినట్లు తెలిపారు. కావున త్వరలో జరగబోవు శాసనసభ ఎన్నికల్లో పుంగనూరు నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థిగా తనకు టికెట్ కేటాయించాలని కోరారు.

హమాలీలకు సంక్షేమ పథకాలు అమలు చేయాలి

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: హమాలీల సమావేశం శనివారం స్థానిక ఏఐటియుసి కార్యాలయంలో రమాదేవి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటియుసి గౌరవాధ్యక్షులు నాగరాజు మాట్లాడుతూ రాష్ట్రంలో సుమారు 25లక్షల మంది హమాలీ, ముఠా, జట్టుతో షాపుల్లో, గోదాంలో, బజారులో, లోడింగ్, అన్లోడింగ్ పనులు చేస్తూ వారి కుటుంబాన్ని పోషించుకుంటున్నారని తెలిపారు. అలాంటి హామాలి కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి సంక్షేమ పథకాలు, రాయితీలు కల్పించకపోవడం బాధాకరమన్నారు. దేశవ్యాప్తంగా కొన్ని రాష్ట్రాల్లో హమాలి హెడ్‌లోడ్ చట్టాన్ని అమలు చేస్తున్నదని ఇతర రాష్ట్రాల్లో అమలు చేస్తున్న విధంగా ఆంధ్ర రాష్ట్రంలో కూడా అమలు చేయాలని, హామాలీ కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

ఓటు హక్కుపై అవగాహన ర్యాలీ

ప్రజాశక్తి-వీకోట: మండల కేంద్రమైన వీకోటలో శనివారం వెలుగు సమాఖ్య ఆధ్వర్యంలో ఓటు హక్కుపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా వెలుగు సీసి నాగరాజు మాట్లాడుతూ 18 సంవత్సరాలు పైబడిన ప్రతిఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు. ప్రతి ఓటరు తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని తెలియజేశారు. ఈ సందర్భంగా గ్రూపు మహిళలతో పట్టణంలో అవగాహనా ర్యాలీ నిర్వహించారు. సంఘమిత్ర గోపిక, వీఓ లీడర్లు మంజుల మేనక, ప్రభావతి, సంగ సభ్యులు పాల్గొన్నారు.

చేయూత నిధులను పెట్టుబడిగా పెట్టండి

ప్రజాశక్తి- కార్వేటినగరం: ప్రభుత్వం అందించే చేయూత నిధులను వ్యాపారాలకు పెట్టుబడిగా వినియోగించాలని, వధా ఖర్చులకు వెచ్చించకూడదని ఏపీఎం విజయకుమార్ అన్నారు. శనివారం మేజర్ పంచాయతీ కార్వేటినగరం పరిధిలోని పద్మసరస్సులో ఏర్పాటు చేసిన సమావేశంలో ఏపీవా మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి మహిళలను ఆర్థికంగా అభివద్ధి చేసేందుకు చేయూత పథకం ద్వారా అందిస్తున్న నగదును వ్యాపారాలకు వినియోగించుకుని వచ్చిన లాభాలతో ఆర్థికంగా ఎదగాలని సూచించారు.

ప్రజల జీవనశైలి మారాలంటే చంద్రబాబు సిఎం కావాలి

ఎమ్మెల్యే అభ్యర్థి మురళీమోహన్



ప్రజాశక్తి- బంగారుపాళ్యం: ప్రజల జీవనశైలి మారాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని పూతలపట్టు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి మురళీమోహన్ అన్నారు. శనివారం మండలంలోని మహాసముద్రం పంచాయతీలో ఇంటింటా ఎన్నికల ప్రచార కార్యక్రమం మండల ప్రధానకార్యదర్శి జనార్ధన్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగుబలహీన వర్గాల అభివద్ధి కోసం తెలుగుదేశం పార్టీ ఎన్నో సంక్షేమ పథకాలను ప్రారంభించి వారి అభివద్ధికి పనిచేసిందన్నారు. రాబోయే ఎన్నికల్లో నూతన వరవడితో సంక్షేమ పథకాలు ప్రారంభిస్తున్నదని, ఈఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయానికి పనిచేయాలని కోరారు. సర్పంచ్ మురళి, మాజీ ఏఎంసీ ఛైర్మన్ జయచంద్ర నాయుడు, మాజీ ఎంపీటీసీ మహేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

యువతకు తీరని అన్యాయం

రామకుప్పం: యువతకు తీరని అన్యాయం చేసిన ఘనత వైసీపీ ప్రభుత్వానికే దక్కిందని మండల యువత అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు విశ్వనాథ్, వెంకటాచలం ఆరోపించారు. శనివారం వీర్నమల, 89 పెద్దూరు టిడిపి యూనిట్ ఇంచార్జ్లతో సమావేశమయ్యారు. వారు మాట్లాడుతూ ప్రతిఏటా జాబ్ క్యాలెండర్, నిరుద్యోగ భతి అందిస్తామని హామీలతో గద్దెనెక్కిన వైసీపీ ప్రభుత్వం రాష్ట్రంలో యువతకు తెలియని ద్రోహం చేసిందని తెలిపారు. రాష్ట్రంలో యువతకు టిడిపి పాలనలో ఉపాధి ఉద్యోగావకాశాలు కల్పించడమే కాకుండా నిరుద్యోగ భతి అందించిందన్నారు. వివిధ కార్పొరేషన్ల ద్వారా అట్టడుగు వర్గాల యువతకు విరివిగా సబ్సిడీ రుణాలు, వత్తి పనిముట్లు అందించింది. వైసిపి అధికారంలోకి వచ్చాక అవన్నీ దూరమయ్యాయని అన్నారు. యువత భవిష్యత్తు బాగుండాలంటే తిరిగి టిడిపి పాలనలోకి రావాలన్నారు. ప్రతి ఒక్కరూ ఎన్నికల్లో టిడిపికి అండగా నిలిచి చంద్రబాబుకు అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

గుండె వైద్యశిబిరానికి విశేష స్పందన

ప్రజాశక్తి- సదుం: మణికంఠ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సదుం జడ్పీ ఉన్నత పాఠశాలలో శనివారం బెంగళూరుకి చెందిన వైదేహి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్, రీసెర్చ్ సెంటర్ హాస్పిటల్ డాక్టర్ దుర్గాప్రసాద్ రెడ్డి నిర్వహించిన ఉచిత గుండె వైద్య పరీక్షలకు విశేష స్పందన లభించింది. 119 మంది హాజరు కాగా, వైద్యపరీక్షలు అనంతరం 26మంది వ్యాధిగ్రస్తులకు ఆరోగ్య శ్రీ పైన బెంగళూరులోని వైదేహి హాస్పిటలకు డాక్టర్లు రెఫర్ చేయడం జరిగిందని నిర్వాహకులు లయన్స్ క్లబ్ అధ్యక్షులు చాముండేశ్వరయ్య తెలిపారు. సదుం సిహెచ్‌సి అభివృద్ధి కమిటీ చైర్మన్ నాలి కృష్ణారెడ్డి, వైద్యాధికారిణి డాక్టర్ పుష్ప కుమారి, క్లబ్ సభ్యులు డాక్టర్ రాజారెడ్డి, జయ కుమార్ రెడ్డి, మనోజ్ కుమార్ రెడ్డి, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE I ADDL.
JUNIOR CIVIL JUDGE : : CHITTOOR
E.P.No.73 of 2023
O.S. No. 219 of 2006
K.Dhananjayan ...Decree Holder
Vs
B.Ramakrishnaiah and another ..Judgment Debtors
NOTICE TO THE
JUDGMENT DEBTOR No.1
B. Ramakrishnaiah @ Ramakrishnan S/o B. Chenga Mandadi, aged about 61 years, Hindu, Cultivation, resident of Vajjireddipalle Village, Puthalapattu Mandal, Chittoor District.
Take notice that the above E.P. is posted to **15-02-2024** for your appearance before the Hon'ble I Addl. Junior Civil Judge, Chittoor. Please appear before the above court on **15-02-2024 at 10.30 a.m.** either in person or through your advocate to file your objections if any. Otherwise the matter will be decided ex-parte.
Sd/- K.P.KUMARA SWAMY
Advocate for D.Hr